విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

విశ్వేశ్వరరాజు నియామకం హర్షనీయం

విశాలాంధ్ర - చింతపల్లి: వైసీపీ అధిష్ఠానం పాడేరు నియోజకవర్గం సమన్వయకర్తగా మత్స్యరాస విశ్వేశ్వర రాజును నియమించడం హర్షనీయమని ఆ పార్టీ ఎర్రబొమ్మల పంచాయతీ నాయకులు అన్నారు. స్థానిక సర్పంచ్ లోతా పండయ్య ఆధ్వర్యంలో గురువారం విశ్వేశ్వరరాజును కలసిన నాయకులు ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పండయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి అధిష్ఠానం తీసుకున్న సమన్వయకర్తల మార్పు సత్ఫలితాలను ఇచ్చేందుకు తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర బొమ్మల పంచాయతీ కన్వీనర్ కొర్ర బాలరాజు, వెలుసూరి సింహాచలం, లోతా నడిపి దొర, బాకూరు బాలరాజు, బేరా రామలింగం పడాల్, సుబ్బారావు భవాని బాబు, రాజబాబు, ప్రసాద్ రాజు, సతీష్ కుమార్, చంటిబాబు, నాగరాజు, మల్లేష్ రాజేష్, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సంఘీభావంగా నిరసన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులకు సంఘీభావంగా ఎల్ఐసి జంక్షన్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డీహెచ్‌పీఎస్, కేవీపీఎస్ సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్‌లకు కనీస వేతనాలు ఇవ్వాలని నిరసన చేపట్టారు. మున్సిపల్ వర్కర్స్ చేస్తున్న న్యాయమైన హక్కు లకు ప్రభుత్వం వారు వెంటనే స్పందించాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్య క్షులు జేవీ ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి గుడాల రాంబాబు, కెవిపియస్ నాయకులు సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

విశాలాంధ్ర - నక్కపల్లి: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ సూచనలను అనుసరించి మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను గురువారం బూత్ లెవెల్ అధికారులు, పోలీస్ సిబ్బంది, వీఆర్వోలు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సక్రమంగా ఉన్నాయో లేవా లేకపోతే నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఆర్ఓ రామలక్ష్మి ఆధ్వర్యంలో ఈ నివేదికను తహశీల్దార్ అంబేద్కర్ సారధ్యంలో అందజేయనున్నారు. పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, విఆర్ఓ కామరాజు ఉన్నారు.

నూరు శాతం ఓటర్ల నమోదు లక్ష్యం

విశాలాంధ్ర - మల్కాపురం : నూటికి నూరు శాతం అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు చేయడమే లక్ష్యంగా అంతా పనిచేయాలని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ హుస్సేన్ సాహెబ్ అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. యువత ఓటు హక్కు విలువ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ములగాడ మండల రెవెన్యూ అధికారి వీరభద్రరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి, ఇండస్ట్రియల్ కాలనీ సచివాలయ అడ్మిన్ వసంత్ పాల్గొన్నారు.

గంగవరం కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: గంగవరం పోర్టు కార్మికులకు 44 రోజులు బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పెదగంట్యాడ గాంధీ జంక్షన్ వద్ద గంగవరం అదాని పోర్ట్ కార్మికులు నిరసన చేపట్టారు. గంగవరం పోర్టు ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తాతారావు మాట్లాడుతూ గత మూడు నెలలుగా ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా ప్రయో జనం లేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ స్టీల్ జోన్ ప్రధాన కార్యదర్శి కొవిరి అప్పలరాజు, స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టర్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, యూనియన్ కోశాధికారి వాసుపిల్లి ఎల్లయ్య, కదిరి సత్యారావు, కదిరి సత్యానందం, సీఐటీయూ నాయకులు కనితి అప్పలరాజు, పాల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం

విశాలాంధ్ర - అరకులోయ: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల ప్రజా పరిషత్ అధికారి వెంకటేష్ ఆదేశాల మేరకు ఎబిలిటీ పీపుల్ ఆర్గనైజేషన్ సంస్థ విశాఖపట్నం ఆధ్వర్యంలో గురువారం వికలాంగులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు వికలాంగులకు ఆర్థోపెడిక్ వైకల్యం, లోకో మోటర్లతో బాధపడుతున్న పిల్లలు, పెద్దలకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎబిలిటీ పీపుల్ ఆర్గనైజేషన్ సిబ్బంది, ఎంపిడిఓ, సిబ్బంది వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - భీమిలి: టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని జనసేన జీవీఎంసీ ఒకటో వార్డు అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి, టీడీపీ ఒకటవ వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు గురువారం భువనేశ్వరి నివాసంలో భేటీ అయ్యారు. 2024 సంవత్సరంలో జనసేన, టీడీపీ సంయుక్తంగా పనిచేసే జనసేన టీడీపీలో ఏ పార్టీకి టికెట్ కేటాయించినా సరే కలసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, టీడీపీ బూత్ ఇన్చార్జ్ కనకరత్నం, సదా, దొంతల పైడిరాజు, పరిమి ప్రీతం శేఖర్, శంకర్, ఆదిలక్ష్మి, అరుణ, ప్రభ పాల్గొన్నారు.

8న "చక్రవర్తి ఏనుగు" కథల సంపుటి ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ: ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన సాయంత్రం ఆరు గంటలకు విశాఖ పౌర గ్రంథాలయంలో ప్రముఖ బాలల కథా రచయిత ఎస్.హనుమంతరావు రచించిన "చక్రవర్తి ఏనుగు" కథల సంపుటి ఆవిష్కరణ జరుగుతుందని అరసం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు. ప్రముఖ విశ్లేషకుడు గరిమెళ్ళ నాగేశ్వరరావు పుస్తకాన్ని సమీక్షిస్తారని తెలిపారు. ఈ సభకు కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు హాజరు కావాలని కోరారు.

గిరిజన సంక్షేమ ఆశ్రమాలలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో మూడు రోజుల కాలవ్యవధిలో ముగ్గురు విద్యార్థులు చనిపోయారని, గిరిజనుల గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని సీపీఐ పాడేరు మండల సహాయ కార్యదర్శి అమర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ, ఏఐఎస్ఎఫ్ పాడేరు మండల అధ్యక్షులు సంజు, ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్‌తో కూడిన బృందం వసతి గృహాల్లోని విద్యార్థులతో మాట్లాడటం జరిగిందన్నారు. గత ఏడాది నుండి నేటి వరకు 40 మంది విద్యార్థుల వరకు చనిపోయారని భవిష్యత్తులో విద్యార్థి మరణాలు అరికట్టాలని అన్నారు. హాస్టల్స్‌లో హెల్త్ అసిస్టెంట్లును గతంలో మాదిరిగా నియమించాలని డిమాండ్ చేశారు.

నిర్బంధాలు, బెదిరింపులకు భయపడేది లేదు

విశాలాంధ్ర - పరవాడ: నిర్బంధాలకు, బెదిరింపులకు భయపడేది లేదని, తమ న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగిస్తామని అంగన్‌వాడీలు తేల్చి చెప్పారు. పరవాడ తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. గౌరవ వేతనం వద్దని కనీస వేతనం కావాలని నినాదాలు చేశారు. అంగన్వా డీలకు వ్యతిరేకంగా ఇచ్చిన సర్క్యులర్లను దగ్ధం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, ఐసీడీఎస్ ప్రీస్కూల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలన్నారు. అంగన్వాడీ సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎం.రమణి, రామలక్ష్మి, వెంకటి, పార్వతి, శంకరమ్మ, ఈశ్వరమ్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.

భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర - అనకాపల్లి బ్యూరో: పేదల భూములు కార్పొరేట్లకు కట్టబెట్టే 27/2023 భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. సిపిఐ జోనల్ కార్యదర్శి వైఎన్ భద్రం అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భూ యాజమాన్యపు హక్కు చట్టాన్ని దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయకపోయినా మన రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం దుర్మార్గమన్నారు. దీనివల్ల చిన్న, సన్న కారు, పేద రైతులు తమ భూములు కోల్పోవలసి వస్తుందని విమర్శించారు. ఇప్పటికే పేదల భూములకు రెవిన్యూ వ్యవస్థ వల్ల రక్షణ లేకుండా పోయిందని, తిరిగి ఈ చట్టం ద్వారా రెవెన్యూ అధికారులకు పగ్గాలివ్వడం అంటే కాకులు కొట్టి గెద్దలకు వేసే చందంగా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు తాకాసి వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు అబ్బులు, కోరుబిల్లి శంకర్రావు, సీపీఐ మండల కార్యదర్శి చెల్లూరి నాగరాజు, మత్తుర్తి సూరిబాబు, ముక్కామల చిన్ని, రాపర్తి వెంకట్రావు, పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

అలాగే స్థానిక కోర్ట్ కాంప్లెక్స్ వద్ద చట్టాన్ని వ్యతిరేకంగా చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి చేరుకొని వారికి మద్దతుగా మాట్లాడారు.

జగనన్న భూ రక్షణ పథకం పాస్ పుస్తకాలను రద్దుచేయాలి

విశాలాంధ్ర - యలమంచిలి: జగనన్న భూ రక్షణ పథకం పాస్‌బుక్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వైయస్సార్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు మాట్లాడుతూ జగనన్న భూ రక్షణ పథకం ద్వారా ఇస్తున్న పాస్ బుక్‌లను రద్దు చేయాలని, నాణ్యమైన సాంకేతిక పరికరాలతో భూ సమగ్ర సర్వే చేయాలన్నారు. ఇప్పుడు ఇస్తున్న జగనన్న పాస్ బుక్‌లకు రైతులు బ్యాంకు లోన్ కోసం వెళుతుంటే చెల్లుబాటు కావట్లేదన్నారు. నిరుపయోగమైన పాస్ బుక్ నిర్ధారిస్తున్నారని అన్నారు. రైతులకు రీ- సర్వేలో నాణ్యమైన సాంకేతిక యంత్రాలతో సర్వే జరపకపోవడం వల్ల వారికి చెందిన భూమి పాసుబుక్‌లలోకి ఎక్కే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి రీ సర్వే జరిపి రైతులకు నాణ్యమైన పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.సన్యాసిరావు, వియ్యపు రాజు, జి.ఫణీంద్ర కుమార్, బి.బాబ్జి, త్రినాథరావు, రమేష్ నాయుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: బూటకపు జగనన్న భూ రక్షణ పాసు పుస్తకాలు రద్దు చేయాలని, నాణ్యమైన పరికరాలతో రైతాంగానికి నమ్మకం కలిగించే విధంగా రీ సర్వే జరపాలని సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జి.గురు బాబు, మేక సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన నిర్వహించి మాట్లాడారు. జగనన్న భూ రక్షణ పథకం ద్వారా ఇస్తున్న పాసు పుస్తకాలను రద్దు చేయాలని, నాణ్యమైన సాంకేతిక పరికరాలతో భూ సమగ్ర రీ సర్వే చేయాలన్నారు. ఇప్పుడు ఇస్తున్న జగనన్న పాసు పుస్తకాలకు బ్యాంకుల్లో చెల్లుబాటు కావట్లేదు అని తెలిపారు. ప్రభుత్వం అందించే వాటిని నిరుపయోగమైన పానుపుస్తకాలుగా నిర్ధారిస్తామని అన్నారు. ఇప్పటికైనా సి.ఎం. స్పందించి రీ సర్వే జరిపి

రైతులకు నాణ్యమైన, నమ్మకమైన పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.రమణ, లక్ష్మి,కొండలరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వి.మాడుగుల: బూటకపు జగనన్న భూ రక్షణ పాసు పుస్తకాలు రద్దు చేయాలని గురువారం సీపీఐ అనుబంధ రైతు, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మాడుగుల మండల కేంద్రంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం ఈ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకం పెట్టి ప్రజా ఆస్తి కోట్ల కొలది దుర్వినియోగం చేయడం తప్ప భూసాగు చేసుకున్న రైతాంగానికి నష్టం జరిగిన పట్టించుకో రన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిహెచ్. బెన్నంనాయుడు, రైతు సంఘం నాయ కులు కాసుబాబు, దేముడుబాబు, కన్నబాబు, శివలంక కొండలరావు, సూరిబాబు పాల్గొన్నారు.

మాడుగుల అభివృద్ధి ఘనత వైసీపీదే

డిప్యూటీ సీఎం బూడి

విశాలాంధ్ర - కే.కోటపాడు: ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగని అభివృద్ధి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో మాడుగుల నియోజకవర్గంలో జరిగిందని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కొనియాడారు. గురువారం మండలంలోని అనేక గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటివరకు మట్టి రోడ్లుగా ఉన్న వాటిని తారు రోడ్లుగా మార్చానని అన్నారు. ప్రతి మారుమూల గ్రామానికి అంతర్గత రహదారులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు 10 గ్రామాల్లో రూ.10.27 కోట్లతో జరిగిన 20 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. కొరువాడ, కేజే పురం, సింగన్న దొరపాలెం గ్రామాల్లో సచివాలయ భవనాలు, కొరువాడలో 25 లక్షలతో నిర్మించిన మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. లంకవానిపాలెం, పిండ్రంగి, కే.అగ్రహారం, సూరెడ్డిపాలెం, దాలివలస గ్రామాల్లో సిసి రోడ్లను ప్రారంభించారు. ఇప్పటివరకు మట్టి రోడ్లుగా ఉన్న పిండ్రంగి - కొత్త భూమి రోడ్డు, పిండ్రంగి - డి అగ్రహారం రోడ్డు, గవరపాలెం - కొరువాడ రోడ్డు, కేజే పురం నుండి రైవాడ కెనాల్ మార్గం వరకు నిర్మించిన తారు రోడ్లను ప్రారంభించారు. అనంతరం కే కోటపాడులో రెండు కోట్ల 86 లక్షల 29 వేల 500 రూపాయల వృద్ధాప్య పింఛన్లను వృద్ధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జెడ్పీటీసీ ఈర్లే అనురాధ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఏపీ ప్రథమ స్థానం

విశాలాంధ్ర - యస్.రాయవరం: సంక్షేమ పథకాలు అమలు చేసిన విధానంలో రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని పాయకరావుపేట నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఇటీవల మంజూరైన 3000 రూపాయలు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలు పేద ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, రాష్ట్ర పట్టణ మౌలిక సదుపాయాల కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణ రాజు, ఎంపీపీ కోన లోవ లక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైస్ ఎంపీపీలు బొలిశెట్టి గోవింద రావు, చోడిపల్లి అప్పన్న, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదా కుమారి పాల్గొన్నారు.

జీతాలు ఇచ్చి ఆదుకోండి మహాప్రభో

విశాలాంధ్ర - గొలుగొండ: గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏఎల్ పురం బస్ స్టేషన్‌లో మరుగుదొడ్లు శుభ్రం చేసే వారికి నాలుగు నెలలుగా జీతం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జల్లు అప్పారావు, జల్లు చిట్టెమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు 4500 చొప్పున ఒక్కరికే జీతం ఇస్తున్నప్పటికీ అది కూడా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. గతంలో జీతాలు ఇచ్చే కాంట్రాక్టర్‌ను అడిగితే తమ కాంట్రాక్టు అయి పోయిందని ఆర్టీసీ అధికారులను అడగాలని చెబుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జీతాలు చెల్లించాలని కోరారు.

వేగనిరోధకాలు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - ఆనందపురం: తరచూ వాహనాల నిరంతర రద్దీతో వేములవలస జంక్షన్ నుండి వయా బోని, బంటుపల్లి వారి కల్లాలు వచ్చే సిమెంట్ రహదారిలో నిరంతర ట్రాఫిక్ సమస్య వెంటాడుతోంది. దాంతోపాటు వాహనదారులు అతివేగంతో వాహన ప్రయాణాలు సాగిస్తుంటారు. ఈ మధ్యకాలంలో మనం చూసినట్లయితే అతివేగానికి అనేక ప్రమాదాలు జరిగాయి. అయినా సరే వాహనదారుల్లో మాత్రం మార్పు రాలేదు. వాహనదారుల స్పీడ్‌కి కళ్లెం వేయాలంటే వేగనిరోధకాలు ఏర్పాటు చేయాల్సి వుంది. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

జెమ్-24 ప్రచారానికి విద్యార్థుల ఫ్లాష్ మాబ్

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో ఈ నెల 10, 11 తేదీలలో నిర్వహించనున్న గీతం ఎక్సలెన్స్ మీట్ -2024 ప్రచారంలో భాగంగా గురువారం వివిధ ప్రాంతాలలో ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. హుషారైన నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులు జెమ్ 2024 యువజనోత్సవంలో పాల్గొనాలని జెమ్ 2024 సీఈఓ ఐ.సింధువర్మ తెలిపారు.

అద్దె చెల్లించలేదని సచివాలయానికి తాళాలు

విశాలాంధ్ర - డుంబ్రిగుడ: మండలంలోని కొల్లాపుట్టు పంచాయతీ సచివాలయానికి సొంత భవనం లేక ఓ అద్దె భవనంలో నిర్వహణ కొనసాగిస్తున్నారు. సచివాలయం ప్రారంభం నుంచి ఇప్పటికి సుమారు నాలుగేళ్ళు గడుస్తున్నా ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో ఆ ఇంటి యజమాని గురువారం సచివాలయానికి తాళాలు వేసేశారు. దీంతో సచివాలయ సిబ్బంది గురువారం విధులు నిర్వహించడానికి వెళ్లి తాళాలు వేసి ఉండటంతో సచివాలయం బయట వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

చందన మాల దీక్షా విరమణ ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి స్వామివారి చందన మాల దీక్షా విరమణ (తిరుముడి) 6వ తేదీన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ఈఓ శ్రీనివాసమూర్తి తెలిపారు. దీక్షాపరులు నేరుగా ప్రధాన ఆలయ దర్శనం చేసుకొని, దక్షిణ రాజగోపురం ద్వారా బయటకు వచ్చిన తదుపరి శ్రీ గోకులం వద్ద ఏర్పాటు చేయబడిన వేదిక వద్ద స్వాములు తిరుముడి సమర్పించుటకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. స్వాములకు ప్రసాద వితరణ అందిస్తామన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని తాళ్లపాలెంలో గురువారం విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఎంఎస్ఆర్ కనస్ట్రక్షన్ ప్రొప్రైటర్ ఎం.సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.



విశాలాంధ్ర పేపరు పేదల పత్రికని ఈ పత్రికలో రాష్ట్రంలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రచురించి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పూడి వేణుగోపాలరావు, వరహాలు బాబు, పూడి గోపీనాథ్, అప్పారావు, నూకరాజు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో జోరుగా నకిలీ మందుల విక్రయాలు

పట్టించుకోని డ్రగ్ కంట్రోల్ అధికారులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ నన్ను ఎవరూ చూడటం లేదు అనుకుంటుందట. విశాఖలోని ఔషధ నియంత్రణ, పరిపాలనా కార్యాలయం తీరు అలాగే ఉంది. తమ సంస్థ మీద ఎవరూ దృష్టి సారించరు అనే ధీమాగా వ్యవహరిస్తూ ప్రజల జీవితాలతో ఈ సంస్థ ఆట్లాడుకుంటుంది. నకిలీ, తప్పుడు మందుల విక్రయాలను నియంత్రించాల్సిన సంస్థ వారి బాగోతాలకు వంతపాడుతూ అండగా నిలుస్తుంది. కాసుల వేటలో పడి ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసింది. ప్రతి రోజూ ఔషధ నియంత్రణ కార్యాలయంలోని అధికారుల కేబిన్‌లలో సీక్రెట్ మీటింగ్‌లు, సెంటిల్మెంట్‌లు జరుగుతుంటాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కార్యాలయంలో ఎవరు, ఎవరికి సమాధానం చెప్పరు, బయట వారిని కలిసే అవకాశం ఇవ్వరు. సామాన్యులకు అందుబాటులో లేకుండా ఎవరికి తెలియని ప్రాంతంలో కార్యాలయం ఏర్పాటు చేశారు. బాలాజీ నగర్‌లో, ఏయూకి ఎదురు రోడ్లో ఒక మూలగా ఈ కార్యాలయం వుంది. ఫిర్యాదు చేయడానికి అవకాశం ఇవ్వరు. సమస్య గురించి అధికారులకు చెపుదామన్నా సిబ్బంది అసలు కలవనివ్వరు. సమాచార హక్కు చట్టం ప్రకారం ఆర్టీఐ యాక్ట్ ప్రకారం దరఖాస్తులు కూడా ఇక్కడ స్వీకరించటం లేదు. ఈ కార్యాలయానికి ఎవరి మీదైనా ఫిర్యాదు వస్తే వీరికి కాసుల పంటే. జిల్లాలో బిల్లులు లేని వ్యాపారం యథావిధిగా జరిగిపోతుంది. డాక్టర్ చీటీ లేకుండా ఏ డ్రగ్స్ విక్రయించకూడదు. గ్రూప్ ఆఫ్ మెడికల్ షాపులలో ఫార్మాసిస్ట్‌లు కూడా వుండరు. పదవ తరగతి చదివిన సేల్స్ పర్సన్‌లే ఉంటారు. వీరు హార్ట్ పేషంట్, కేన్సర్ రోగులకు కూడా మందులు ఇచ్చేస్తారు. కాలం చెల్లిన డ్రగ్స్, కొన్ని బిల్లులు లేని మందులు, కొన్ని ప్రాంతాల్లో మిగిలిపోయిన మందులు విశాఖ తీసుకొచ్చి షాపుల్లో అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మందుల రేట్లు, బిల్లులు, స్టాక్ ఎంతవుంది, ఎంత అమ్మారో తనిఖీలు జరగటం లేవు. కొన్ని హాస్పిటల్లో పేషంట్‌లతో మందులు కొనిపించి అన్ని వాడకుండానే తిరిగి షాపులోకి వచ్చేస్తాయి. హైదరాబాద్, గుంటూరుల నుంచి బిల్లు లేకుండా స్టాక్ తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు. నెలనెలా మామూళ్లతో అధికారులు కళ్లు మూసుకుపోయి తనిఖీలకు దూరంగా వుంటున్నారు. ఔషధ ఉత్పత్తులు నకిలీవి మార్కెట్లోకి వచ్చేస్తున్నాయి. ఇలాంటి దొంగ మందులకు అధికారుల అండ దండిగా ఉంది. నకిలీ యాంటీ బయాటిక్స్ విక్రయించేస్తున్నారు. విశాఖలో ఆసుపత్రుల సంఖ్య భారీగా పెరగడం, కా ర్పొరేట్ హాస్పిటల్స్ అన్నీ ఇక్కడ విశాఖలో కొలువు తీరడంతో నాణ్యతలేని ఔషధాలు సరఫరా యదావిధిగా జరిగిపోతుంది. ఇవన్నీ డ్రగ్ కంట్రోల్ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందని ఆరోపణలు వినిపి స్తున్నాయి. మార్కెట్లో బిపి షుగర్, కొలెస్ట్రాల్, నిమోనియా, క్యాన్సర్, గుండె జబ్బులకు నకిలీ మందులు యదేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్నాయి. వీటి వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఒకరి ప్రాణం తీస్తేనే కోర్టు జీవిత ఖైదు విధిస్తుంది. మరి ఇటువంటి వారికి ఎంత పెద్ద శిక్ష వేసినా తప్పు లేదని అనిపిస్తుంది.

నేడు నారా భువనేశ్వరి పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: గాజువాక నియోజకవర్గంలో భువనేశ్వరి శుక్రవారం పర్యటించనున్న నేపథ్యంలో విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్) అన్నారు. గాజువాక నియోజకవర్గం 87వ వడ్లపూడి పార్టీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజ్, సెక్రటరీ సత్తిబాబు, జిల్లా సెక్రటరీ కర్రీ కన్నారావు, సీనియర్ నాయకులు వర్రే రాంబాబు, ప్రగడ దానయ్య, పావడ రమణమూర్తి, పివిఎన్ మూర్తి, కానక సత్యం, వై.భాస్కరరావు, ఎస్.అప్పారావు, కె.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కంటిపురంలో మంచినీటి సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని పెదబిడ్డ పంచాయతీ కంటిపురం గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని అనంతగిరి జెడ్పీటీసీ దీసరి గంగరాజు డిమాండ్ చేశారు. మోటారు బోరు చెడిపోయి 3 నెలల నుండి త్రాగడానికి మంచినీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తాగునీటి కోసం కిలోమీటరు దూరం నడిచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య, వంతల బుద్రయ్య, మహిళలు అంటిపర్తి బుల్లమ్మ, ఎ.చెల్లమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండ రెడ్డి కులస్తులకు మేలు కలిగేలా చర్యలు

విశాలాంధ్ర - రంపచోడవరం: ఏజెన్సీలోని నిరుపేద కొండ రెడ్డి కులస్తులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వ మోటా డిప్యూటీ కార్యదర్శి మనోజ్ కుమార్ సింగ్ పేర్కొన్నారు. గురువారం రంపచోడవరం మండలం ఆకూరు పంచాయతీలోని కొయ్యల గూడెం గ్రామంలో జన్మన్ పథకం ద్వారా కొండ రెడ్డి కులస్తులకు గృహాలతో పాటు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయుటకు కేంద్ర ప్రభుత్వ మోట కార్యదర్శి మనోజ్ కుమార్ సింగ్, రంప చోడవరం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే ఆధ్వ ర్యంలో గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఐ ఇ సి కార్డులు కొండ రెడ్డి కులస్తులకు అందజేశారు. ఈ సమావేశంలో ట్రైకర్ జనరల్ మేనేజర్ మణికుమార్, ఏపీవో జనరల్ సిహెచ్ శ్రీనివాస రావు, ఎంపీడీవో హరికృష్ణ, ఎంపీటీసీ పాపారావు పాల్గొన్నారు.

యూజీ ప్రోగ్రామ్స్‌కై సింబియాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్శిటీ) దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర- విశాఖ సిటీ: దేశంలో అత్యుత్తమ మరియు నాణ్యమైన విద్యను అందిస్తున్న సంస్థ సింబియాసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్శిటీ). వివిధ రకాల కోర్సుల ద్వారా విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న సింబియాసిస్... ఇప్పుడు తన కింద ఉన్న ఇన్‌స్టిట్యూట్‌లలో వివిధ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాన్ని సులభతరం చేస్తూ, ప్రవేశ పరీక్షల దరఖాస్తు తేదీలను ప్రకటించింది. ఈ పరీక్షలలో ఎస్ ఈ టి - జనరల్ (సింబియాసిస్ ఎంట్రన్స్ టెస్ట్), ఎస్ ఈ టీ - లా, సింబియాసిస్ లా అడ్మిషన్ టెస్ట్ (ఎస్ ఎల్ ఎ టి), మరియు సింబియాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (ఎస్ ఐ టీ ఈ ఈ ఈ) ఉన్నాయి.

స్థానికేతరులని నియమిస్తే పదవులకు రాజీనామా

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: అరకు అసెంబ్లీ నియోజకవర్గంలో స్థానికేతరులైన ఎంపీ మాధవికి సమన్వయకర్తగా నియమిస్తే తమ పదవులకు రాజీనామా చేస్తామని ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు బి సింహాచల, సిహెచ్ కృష్ణారావు, మండల అధ్యక్షుడు మల్లేష్ హెచ్చరించారు. గురువారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో చాలామంది టికెట్‌లు ప్రయత్నాలు సాగిస్తున్నారని, అటువంటి వారికి కేటాయించకుండా , వేరే నియోజకవర్గం నుంచి ఇక్కడ కేటాయించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, ఎంపిటిసిలు ,సర్పంచ్ లు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచుల సంక్షేమం దృష్ట్యా "దేశం" పార్టీకి మద్దతు

విశాలాంధ్ర - కె.కోటపాడు: టీడీపీ అధికారంలోకి రాగానే స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు నిధులు, విధులతోపాటు తగిన గౌరవం కల్పిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారని జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు దాడి ఎరుకునాయుడు తెలిపారు. మంగళగిరిలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగిన వర్క్ షాప్ లో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారని చెప్పారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ రానున్న రోజులు టీడీపీ,జనసేన జంక్షన్ పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని, ప్రతిఏటా రాష్ట్ర బడ్జెట్లో ఐదు శాతం నిధులు స్థానిక సంస్థలు కేటాయిస్తామన్నారని తెలిపారు. గౌరవవేతనం కూడా పెంచుతామని బాబు హామీ ఇచ్చారన్నారు.నిధులు, విధులు, గౌరవం ఇస్తామని హామీ ఇచ్చిన తెలుగుదేశం పార్టీకే మామద్దతు అనిజిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు దాడి ఎరుకునాయుడు తెలిపారు.

బ్రేక్స్ ఇండియా 'రెవియా' బ్రాండ్లో గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల

విశాలాంధ్ర- విశాఖ సిటీ: ప్రముఖ బ్రేకింగ్ సిస్టమ్స్ తయారీదారు, సరఫరాదారుగా పేరుపొందిన బ్రేక్స్ ఇండియా సరికొత్త బ్రాండ్ 'రెవియా' క్రింద గేర్, ట్రాన్స్‌మిషన్ ఆయిల్ విడుదల చేసినట్లు బ్రేక్స్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుజిత్ నాయక్ తెలిపారు. మూడు బిలియన్ల డాలర్ల టీఎస్ఎఫ్ సమూహంలో బ్రేక్స్ ఇండియా భాగమన్నారు. బ్రేక్స్ ఇండియా ఈ ఏడాది ఏప్రిల్‌లో రెవియా బ్రాండ్ పేరుతో ఇంజిన్ ఆయిల్ ఉత్పత్తి సమూహంతో లూబ్రికెంట్ల రంగంలోకి ప్రవేశించిందని తెలిపారు. బ్రేక్స్ ఇండియాలో నాణ్యత, భద్రతపై దృష్టి పెడుతున్నామని తెలిపారు. ఇది మా సరికొత్త బ్రాండ్ రెవియాకు కూడా మా బ్రాండ్ వాగ్దానం చేస్తుందన్నారు.

పెన్షనర్ల పాలిట దేవుడు జగన్

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: పెంచిన పెన్షన్లను పంపిణీని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరై పెన్షన్లను పంపిణీ చేశారు. పెన్షనర్ల పాలిట జగన్ దేవుడని రాబోయే ఎన్నికల్లో జగన్‌నే మళ్లీ గెలిపించుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు గ్యాస్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ ముద్దు మాధవి వద్దు

విశాలాంధ్ర - అరకులోయ: అరకు నియోజకవర్గానికి స్థానిక వైసిపి నాయకుల్లో ఇంచార్జి అభ్యర్థి కరువయ్యారా అని, జగన్ ముద్దు మాధవి వద్దు అని అరకులోయ మండల వైసీపీ నాయకులు ప్రశ్నించారు. స్థానికులు ముద్దు మాధవి వద్దు అనే నినాదాలతో అరకులోయ మండల కేంద్రంలోని వైసిపి సీనియర్ నాయకులు నిరసనలు తెలుపుతూ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నిరాశను పరిగణన తీసుకుని ఎంపీ మాదవిని అరకు నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలను తొలగించి, స్థానిక అరకు నియోజకవర్గానికి చెందిన సమర్థవంతమైన నాయకునిని నియోజకవర్గం బాధ్యతలను అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎస్ రఘునాథ్, ఎస్ భాస్కర రావు, సుందర్ రావు, అప్పలరాజు, బాబురావు, మురళి, దొన్ను, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

డీలర్లతో ఎమ్మార్వో సమావేశం

విశాలాంధ్ర - దేవీపట్నం: పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అంగన్ వాడి సెంటర్‌లలో చిన్నారులకు గోరుముద్ద పథకాలకు బియ్యం కొరతతో కొన్ని రోజులుగా బియ్యం సరఫరా లేక ఎదురౌతున్న ఇబ్బందులు నేపథ్యంలో దేవీపట్నం తహశీల్దార్ కె సత్యనారాయణ గురువారం డిపో డీలర్లు వీర్వోలతో తహసీల్దారు కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఉన్నతాధికారుల చొరవతో రెవెన్యూ అధికారులలో కదలికలు వచ్చాయి. ఈ విషయం విశాలాంధ్ర ముందే వార్త ప్రచురించింది. సత్వరమే బియ్యం సరఫరా జరగాలని లేకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని తహసీల్దారు సత్యనారాయణ డీలర్లను హెచ్చరించారు.

10 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకయ్యకు రాబడిన సమాచారం మేరకు, సిబ్బంది సహాయంతో రాజవొమ్మంగి గ్రామం చీడిపల్లి వారి వీధిలో సారా అమ్ముతున్న మచ్చ ప్రసాద్ బాబును అదుపులోనికి తీసుకున్నారు. అతని వద్దనుండి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని ముద్దాయిని అరెస్టు చేశామని, రిమాండ్ నిమిత్తం జె ఎఫ్ సీఎం కోర్టుకు రంపచోడవరం తరలించినట్లు తెలిపారు.

రెండేళ్లలో లక్ష కారులు అమ్మిన స్కోడా ఆటో ఇండియా

విశాలాంధ్ర- విశాఖ సిటీ: స్కోడా ఆటో ఇండియా తన అమ్మకాల వేగాన్ని కొనసాగించింది. గత రెండు సంవత్సరాల్లో 1,00,000 కార్లను విక్రయించడంలో ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. ఇది ఇది స్కోడా ఆటో కి చెందిన రెండు ప్రపంచ-స్థాయి ఉత్పత్తులు - కుషాక్ స్లావియాను ప్రారంభించిందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ జనేబా తెలిపారు. ఇది భారతీయ మార్కెట్‌కు తగినట్లుగా తయారు చేయబడిందనీ, ఈ రెండు మోడల్‌లు ఈ వాల్యూమ్‌లను సాధించడంలో కీలకపాత్ర పోషించాయన్నారు.

జగన్‌ను ఇంటికి పంపడం ఖాయం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నమ్ముకున్న వారిని ఓట్లు వేసినా రాష్ట్ర ప్రజలను నట్టేటి ముంచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపడం ఖాయమని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. గురువారం పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొర్రె కసాయి ని నమ్ముతుందని, గుడివాడ అమర్నాథ్ కసాయిని మించిన జగన్‌ని నమ్మాదని, నేను విన్నాను నేను ఉన్నాను అన్నాడని, ప్రజల గోడు వినిపించుకోవడం మానేశాడన్నారు. ప్రజలకు నేను ఉన్నాను అనే భరోసా ఇవ్వలేకపోయాడన్నారు. అంగన్వాడీ లకు ఇచ్చిన మాటతప్పేడని, మద్యపాన నిషేదం లో మాట తప్పాడని, నవరత్నాలు అని నవ మోసాలు చేసారన్నారు. ఈ సమావేశంలో చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి పిఎస్ఎన్ రాజు పాల్గొన్నారు.

ఎంపిడివో ఆశాజ్యోతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - చింతపల్లి: నూతన సంవత్సరాన్ని పురస్క రించుకుని స్థానిక ఎంపీడీవో ఆశాజ్యోతికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివోను కలిసి పుష్ప గుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలతో అటు ప్రభుత్వానికి, ఇటు ఉన్నతాధికారులకు మంచి పేరు వచ్చేలా ఉద్యోగులంతా సమన్వయంతో పని చేయాలన్నారు.

టీడీపీ కార్యాలయానికి కుర్చీల వితరణ

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి సుమారు 50 వేల రూపాయలు ఖరీదు చేసే 100 కుర్చీలను శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు సొంత నిధులతో టిడిపి నాయకులు అయ్యన్న కుమారుడు రాజేష్ బాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ ఆర్ వై పాత్రుడు ప్రభాకర్ రాజుకి అందజేయడం జరిగింది.

నాటుసారాతో పట్టుబడ్డ ముగ్గురికి రిమాండ్

విశాలాంధ్ర - దుంబ్రిగుడ: మండలంలోని దుంబ్రిగుడ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నాటు సారా తరలిస్తున్న ముగ్గురిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు స్థానిక ఎస్సై ఎస్.సంతోష్ కుమార్ గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. గుంట గన్నేల పంచాయతీ లక్క గ్రామానికి చెందిన వంతల భగత్రం, కిల్లో భగవాన్, కిల్లో దోయ్ మొత్తిలను నాటు సారు తరలిస్తుండగా పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



విశాలాంధ్ర - చీడికాడ: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఉపయోగపడతాయని ఎంపీడీవో జయప్రకాశరావు అన్నారు. మండలంకేంద్రంలోని హై స్కూల్‌లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చీడికాడ హై స్కూల్ పిడి మల్లీశ్వరి ఆధ్వర్యంలో గురువారం బాల్ బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులలో వున్న ప్రతిభను గుర్తించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ క్రీడలను ప్రవేశపెట్టారన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ బొంజుబాబు తదితరులు పాల్గొన్నారు.

32 లక్షల ఇల్లు మంజూరు ఘనత సీఎం జగన్‌దే

వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రంలో పేదవారి సొంత ఇంటి కల నిజం చేసింది ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. అనకాపల్లిలోని సత్యనారాయణపురంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో కలిసి సుబ్బారెడ్డి 2744 టిట్కో గృహాలను గురువారం లబ్ధిదారులకు అందజేసి వారితో గృహప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల 50 వేల మందికి టిట్కో గృహాలు మంజూరు చేశామని ఆయన తెలియజేశారు. ఒక్క అనకాపల్లి నియోజకవర్గంలోనే 20వేల కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మించి ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ టిట్కో గృహాలు పేదవారికి సంక్రాంతి కానుకగా అందజేస్తున్నామని చెప్పారు. కేవలం ఒక్క రూపాయికే గృహాలు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.

సత్యనారాయణపురం కాలనీలో త్వరలోనే పాఠశాల, వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఏం.ఎం.ఎల్. కాలేజ్ నుంచి బంగారు మెట్టు వరకు 32 కోట్ల రూపాయల ఖర్చుతో రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేసామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. తుమ్మపాల, జగన్నాధపురం, పిసినికాడ తదితర ప్రాంతాలలో జగనన్న ఇళ్ల కాలనీలు నిర్మిస్తున్నామని చెప్పారు. కాగా కోడూరు, మామిడి పాలెంలో 6,000 మందికి సెంటు భూమిలో ఇళ్ల నిర్మించి ఇచ్చామని మంత్రి తెలియజేశారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ బీసెట్టి సత్యవతి, అనకాపల్లి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా నియమితులైన మలసాల భరత్ కుమార్, టిడ్కో చైర్మన్ ప్రసాద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పథకాల పేరుతో ఆటో కార్మికుల పొట్ట కొట్టొద్దు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రంలో స్వార్థ రాజకీయాల కోసం ఉచితం పేరుతో పథకాల పెట్టి కార్మికుల కడుపులు కొట్టవద్దు అని ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ కోరారు. గురువారం అనకాపల్లి పట్టణంలో రింగ్ రోడ్ వద్ద శ్రీ మరిడిమంబా యూనియన్, ఆర్.టీ సి కాంప్లెక్స్ వద్ద శ్రీ దుర్గ భవాని ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో చదువుకున్న యువతకు ఉపాధి లేక ప్రత్యక్షంగా, పరోక్షంగా 10 లక్షల పైబడి ఆటో రంగం మీద ఆధారపడి జీవిస్తున్న కార్మికుల కుటుంబాలను ఉచిత పథకాల పేరుతో ఆటో రంగాన్ని నిర్వీర్యం చేస్తూ ఆటో కార్మికుల కుటుంబాలను వీధి పాలు చేసే ఆలోచనలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కోరిబిల్లి జగదీష్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కట్ట మాణిక్యం, సిమ్మ. శ్రీను, పివెంకట రమణ, గైపూరి. గోవిందరాజు, కండేపల్లి. జగన్, ఎస్.అప్పారావు, పిల్లల రాజు, రహేమాన్, బంగారి రాజు, నాని పాల్గొన్నారు.

రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పరవాడ: చెరువుల్లోకి శుద్ధి చేయని ఫార్మా వ్యర్థ రసాయనాలను విడిచిపెడు తున్న రాంకీ యాజమాన్యంపై ప్రభుత్వం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ పెద్ద చెరువు వద్ద నిర్వహిస్తున్న రైతుల దీక్షా శిబిరాన్ని గురువారం గనిశెట్టి సంద ర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఈటిపి నుండి వ్యర్థ రసాయనాలను అక్రమంగా చెరువుల్లోకి విడి చిపెట్టడంతో మత్స్య సంపద నాశనమవడంతో పాటు రైతులు వ్యవసాయం చేయడం మానేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క ఫార్మా కాలుష్యం కారణంగా సమీప గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం రాంకీ యాజమా న్యానికి మరో 50 ఎకరాలు ల్యాండ్ ఫిల్ నిర్మిం చుకోవడానికి అనుమతులు ఇవ్వడం అన్యా యమన్నారు. ఈ ల్యాండ్ ఫిల్ విస్తరణ వలన తాడి ప్రాంతంలో భూగర్భ జలాలు పూర్తిగా నాశ నమై తాగు నీరు దొరకని పరిస్థితి ఉందన్నారు. తాడి గ్రామాన్ని తరలించడానికి చర్యలు చేపట్టని రాష్ట్ర ప్రభుత్వం రాంకీ యాజమాన్యానికి ల్యాండ్ ఫిల్లింగ్ నిమిత్తం 50 ఎకరాలు కేటాయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పైలా అప్పారావు, శ్రీను,నాయుడు, ఎస్ ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం అభివృద్ధి హైవే మంజూరుపైనే ఆధారపడి ఉంది

విశాలాంధ్ర - రావికమతం: సబ్బవరం నుంచి తుని వరకు నేషనల్ హైవే రోడ్డు మంజూరుతోనే చోడవరం అభివృద్ధి ముడిపడి ఉందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ స్పష్టం చేశారు. మండల ంలో కొత్తకోటలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను అధికారంలోకి వచ్చిన నాలుగో సంవత్స రాల తొమ్మిది నెలల కాలంలో నియోజకవర్గంలో అన్ని రోడ్లు తారు రోడ్లుగా అభివృద్ధి పరిచా రన్నారు. పంచాయతీకి 20 లక్షల రూపా యల నిధులతో డ్రైనేజీలు, సిసి రోడ్లు మంజూరు చేసిందన్నారు. వెంకన్నపాలెం నుంచి రోలుగుంట మండలం వెలంకాయలపాలేం వరకు ఉన్న బి ఎన్ రోడ్డు అభివృద్ధికి 110 కోట్లు మంజూరు చేయించానని, ప్రస్తుతం వీటి పనులు జోరుగా జరుగుతున్నాయని తెలిపారు. జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్ సొంత భవనానికి 35 కోట్లు నిధ్ర మంజూరు చేయించి జన్నవరంలో నిర్మిస్తున్నామన్నారు. 170 కోట్లు నష్టాలతో తెలుగుదేశం ప్రభుత్వం అప్పగించిన చోడవరం షుగర్ ఫ్యాక్టరీని 80 కోట్లు ప్రభుత్వం గ్రాంట్ గాను, పేరుకుపోయిన నిల్వలను ప్రభుత్వ సంస్థలకు విక్రయించడం ద్వారా మరొక 50 కోట్లు రాబట్టడం ద్వారా ప్రస్తుతం షుగర్ ఫ్యాక్టరీ నష్టాలు 40 కోట్లకు తగ్గెయన్నారు రాష్ట్రంలో సహకార రంగంలో నడుస్తున్న అన్ని షుగర్ ఫ్యాక్టరీలు మూతపడగా ఒక చోడవరం మాత్రమే కొనసాగుతుందని గుర్తు చేశారు.

జాతీయ స్థాయి పోటీల్లో డీఏవీ పాఠశాల బాలికల సత్తా



విశాలాంధ్ర - చింతూరు: చింతూరు మండలం మోతుగూడెం స్థానిక ఏపీ జెన్కో డిఏవి పాఠశాల విద్యార్థులు గత నెల డిసెంబర్లో పాల్వంచలో క్లస్టర్ స్థాయిలో కబడ్డీ పోటీలో పాల్గొని ప్రథమ స్థాయిలో నిలిచారు. అక్కడనుండి అదే నెలలో జోనల్ స్థాయిలో హైదరాబాదులో నిర్వహించిన కబడ్డీ పోటీలో ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరి నుండి ఐదుగురు విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు అర్హత సంపాదించారు. ఈ బాలికలు ఈనెల 4వ తేదీన ఢిల్లీ నందు ఘజియాబాద్ స్టేడియంలో ఆల్ ఇండియా డి ఏ వి పాఠశాలలో నిర్వహించిన జాతీయస్థాయి కబడ్డీ క్రీడల్లో మోతుగూడెం డి ఏవి పాఠశాల బాలికలు అండర్ 14 విభాగం నందు ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్స్ సాధించారు. వీరిని డి ఏవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రఘురాం, సీలేరు కాంప్లెక్స్ చీఫ్ ఇంజనీర్ ఎల్ ఎం సి చైర్మన్ బొడ్డు శ్రీధర్, ప్లాంట్ మేనేజర్ భీమవరం బాలకృష్ణ డిఈటి వరప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్ మోతుగూడెం పోలీస్ ఎస్ఐ బి గోపాలరావు, మోతుగూడెం సర్పంచ్ అకేటి సీత, ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, లో సీలేరు ఏపీ జెన్కో స్పోర్ట్స్ సెక్రెటరీ సతీష్ రాఘవన్, ఏపీ జెన్కో ఉద్యోగస్తులు మోతుగూడెం గ్రామస్తులు ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అర్హులైన పీవీటీజీలకు పక్కా ఇళ్లు

విశాలాంధ్ర - హుకుంపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు అర్హులైన పీవిటీజీలకు ప్రదానమంత్రీ జనజాతీ ఆదివాసి న్యాయ మహా అభియన్ పథకం కింద పక్క ఇళ్ళు మంజురు చేయడంతో పాటు ప్రతీ ఇంటి వద్ద మంచినీరు,మరుగుదొడ్లు సౌకార్యం కల్పిస్తుందని పీవీటిజి గిరి జనులు సద్వినియోగం చేసుకోవాల ని ఐటీడీఏ పీవో వీ.అభిషేక్ పేర్కో న్నారు. మండలంలోని పాతకోట పంచాయితీ సోడ గ్రామంలో ప్రదాన మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియన్ పథకం పై నిర్వ హించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నా రు. ఈ నేపధ్యంలో భారతప్రభుత్వం పథకాల పెడుతుందన్నారు. ఇళ్ల మంజురుకు సంబందించి అన్ని ధృవపత్రాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఈఓ కే లావణ్యకుమార్, స్థాని క తహాశీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపిడీవో వెంకటరావు, పంచాయ తీరాజ్ ఈఈ కొండయ్యపదాల్, డి ఈ ఆర్ రామన్, పంచాయతీరాజ్ మండల ఇంజనీరింగ్ ఆఫీసర్ ఎస్ సంజీవరావు, ఏఈఈ దుర్గాప్రసాద్, హౌసింగ్ ఏఈ గౌరిశంకర్, ఈవోపీ ఆర్డి అప్పలరాజు, వెటర్నరీ వైద్యాధి కారి కే చరణ్, వరప్రసాద్, ఏటిడ బ్యూటీ రజిని, ఐసిడిఎస్ సిడిపిఓ బాలచంద్రమణి దేవి,స్థానిక సర్పంచ్ పాటి లక్ష్మి, సచివాలయ సిబ్బంది కార్యదర్శి ప్రదీప్, డిజిటల్ అసిస్టెంట్ బాలన్న, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభి, వెటర్నరీ సింహాచలం, అగ్రిక ల్చర్ అసిస్టెంట్ సుహాసిని, మహిళా పోలీస్ నీలిమ, తదితర అధికారు లు పాల్గొన్నారు.

ఏ.కోడూరు ఎస్సైగా రమేష్

విశాలాంధ్ర - కే.కోటపాడు: ఏ.కోడూరు ఎస్సైగా రమేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. అనకాపల్లి నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన రామకృష్ణ ఎలమంచిలి స్టేషన్‌కు బదిలీ అయ్యారు. కాగా బాధ్యతలు చేపట్టిన రమేష్ మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షిస్తానని అన్నారు. గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తానని, ప్రజలు తనకు సహకరించాలని ఆయన కోరారు.

సాయి గణపతిలో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

విశాలాంధ్ర - ఆనందపురం: యువత మేధస్సు అపారం, వారి ఆలోచనలు అద్భుతమని, గురువులు వారి ఆలోచనలను మెరుగులు దిద్దితే నవ్య ఆవిష్కరణలు ఎన్నో మన కళ్ళ ముందు సాక్షాత్కరిస్తాయని కంచర పాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ కే.నారాయణరావు తెలిపారు. ఆనందపురం మండలం గిడిజాలలోని సాయి గణపతి పాలిటెక్నిక్ కళాశాలలో పాలిఫెస్ట్ 2024ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీతకు ఈ ప్రాజెక్టులు ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎస్.వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.మహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ అమరేంద్ర కుమార్, విభాగాధిపతులు సత్యవతి, రాజేంద్ర, స్వరూప, అరుణ, సోమేశ్వరరావు, శ్రావణి, పలువురు అధ్యాపకులు ఉన్నారు.

జగన్‌తోనే సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర - కోటవురట్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారానే అభివృద్ధి సంక్షేమం సాధ్యపడుతుందని పాయకరావుపేట నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కంబాల జోకులు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైయస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా 3000 రూ. పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పలువురికి పింఛన్లు పంపిణీ చేశారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు, జెడ్పిటిసి ఉమాదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింగంపల్లి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ దత్తుడుబాబురాజు, వీసం రామకృష్ణ, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు సర్పంచ్ అనిల్ కుమార్, ఎంపీటీసీ రాంబాబు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన



విశాలాంధ్ర - దుంబ్రిగుడ: ఈవీఎంలతో ఓటు హక్కును ఏ విధంగా వినియోగించు కోవాలనే దానిపై స్థానిక తహశీల్దార్ సిహెచ్.నాగమ్మ ఆధ్వర్యంలో ఓటర్లకు గురువారం మండల కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు చాలా విలువైనదని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కచ్చితంగా ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జి.హరికృష్ణ, వీఆర్వో ఝాన్సీ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సేవా సంఘం 25వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు పద్మనాభనగర్ మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళా సేవా సంఘం స్థాపించి 25 వసంతాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మహిళా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత నందవరపు సోములు, పద్మనాభ నగర్ ఎస్.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు నారా పిన్ని వరలక్ష్మి మాట్లాడుతూ గడచిన 25 సంవత్సరాలుగా మహిళా మండలి వారు ఓవైపు కుటుంబ బాధ్యతలు మోస్తూనే, మరోవైపు తాము ఎంచుకున్న వృత్తి వ్యాపార రంగాలలో రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సాలాపు వరలక్ష్మి, అడ్డాల పద్మ, మడక రమాదేవి, కోన లక్ష్మి ఆర్. సుధా, లీలావతి, ఎస్ సరళ దేవి, మదాలస భవాని, బుర్రి చిన్న తల్లి, కంచిపాటి కనకరత్నం, మైచర్ల అశ్విని, సంగాయి లక్ష్మి, రఘుముండ సీత తదితరులు పాల్గొన్నారు.

బోట్ పాయింట్ పరిశీలన

విశాలాంధ్ర - దేవీపట్నం: మండలంలోని గొందూరు మాతృశ్రీ గండి పోశమ్మ ఆలయం వద్ద ఉన్న గోదావరి నది బోట్ పాయింటును రంప చోడవరం సిఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ కెవి నాగార్జున బుధవారం పరిశీలించారు. బోట్ నిర్వాహకులకు టూరిస్టులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అంతకుముందు పర్యాటకులు మాతృశ్రీ గండిపోశమ్మకు ఆలయం బయటే దండం పెట్టుకున్నారు. గత మూడు నెలలు గా అమ్మ వారి ఆలయం గోదావరి నీట మునిగిన సంగతి విదితమే.

విశాలాంధ్ర

- విశాఖపట్నం
- అనకాపల్లి
- అల్లూరి సీతారామరాజు

శుక్రవారం 5, జనవరి, 2024

6న బీచ్ రోడ్‌లో పన్ను చెల్లింపుదారుల హబ్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖపట్నం ఆదాయ పన్ను శాఖ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన పన్ను చెల్లింపుదారుల హబ్‌ని నిర్వహిస్తోందని ఆదాయ పన్ను శాఖ ప్రిన్సిపల్ కమిషనర్ రాజీవ్ కుమార్ సింగ్ చెప్పారు. డాబాగార్డెన్స్ లోని అయంకర్ భవన్ లో గురువారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ విశాఖపట్నంతో సహా దేశంలోని ఏడు నగరాల్లో సీబీడిటి టాక్స్ పేయర్స్ హబ్‌ను నిర్వహిస్తుందని చెప్పారు. విశాఖ సాగర తీరంలోని ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రక్కన ఈ నెల ఆరో తేదీ నుంచి 8వ తేది వరకు టాక్స్ పేయర్స్ హబ్ జరుగుతుందన్నారు. టాక్స్ పేయర్స్ హబ్ ను డీజీట్ శ్రీమతి అర్చన చౌదరి ఆరో తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రారంభించనున్నారని చెప్పారు. ఆదాయ పన్ను శాఖ

ఉన్నతాధికారులు ఎం. భూపాల్ రెడ్డి, శ్రీమతి. మిథాలి మధుస్మిత, ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్ ఏ కే మహపాత్ర హాజరువుతున్నారని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో అదనపు కమిషనర్ వానా శ్రీనివాస్ రావు, డిప్యూటీ కమిషనర్ ఇజ్జడా మధుసూదన రావు, ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్స్ ఎం వి ఎస్ ఎస్ బావ నారాయణ, కె లలిత్, ఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జగన్ ముద్దు మాధవి వద్దు

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో గురువారం వైసీపీ శ్రేణులు జగన్ ముద్దు నాన్ లోకల్ మాధవి వద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరకు నియోజకవర్గఇన్చార్జిగా గొడ్డేటి మాధవి నాన్ లోకల్ ని నియమించడం పై మండల వైసీపీ శ్రేణులు రగిలిపోతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నుంచి ఎంతోమంది ఆశవాహులు ఉన్నప్పటికీ నాన్ లోకల్ అయినటువంటి గొడ్డేటి మాధవిని సమన్వయకర్తగా నియమించడం తగదని అన్నారు. అరకు ఎంపీ అయి ఉండి ఏ మారుమూల ప్రాంతాలకు పర్యటించిన దాఖలు లేవని మండిపడ్డారు. 6 మండలాలలో ఏ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి సమన్వయకర్తగా నియమించిన స్వాగతించేవారమని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాధవి వద్దు స్థానికులు ముద్దు అంటూ పలు నినాదాలు చేస్తూ నాలుగు రోడ్లకూడలి వద్దగా ర్యాలీగా వచ్చి మానహారంగా ఏర్పడి పలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల సర్పంచ్లు బాబురావు, నీలకంతం, ఎంపీటీసీ గణపతి, వైసీపీ నేతలు సుభాష్, నాని, జి.రాముర్తి, రాంప్రసాద్, దాసు శివ, జోగారావు, అప్పారావు, ప్రసాద్, సూర్యం పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులదే కీలక పాత్ర

విశాలాంధ్ర - నక్కపల్లి: ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారుల పాత్ర కీలకమైనదని పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి తెలిపారు. గురువారం స్థానిక ఎండిఓ కార్యాలయంలో నిర్వహించిన సెక్టార్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ వీరికి మెజిస్టీరియల్ అధికారాలు ఉంటాయన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ లకు ప్రతినిధులుగా సెక్టార్ అధికారి సెక్టార్ పోలీస్ అధికారి వ్యవహరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు అంబేద్కర్, విజయ్ కుమార్ జయప్రకాష్, జానకి, పోలీసు

అధికారులు ఏ విభూషణరావు, ప్రసాద్, ఎండివోలు వి శ్రీనివాసరావు, సాంబశివరావు, వర్మతోపాటు వివిధ శాఖల అధికారులు, రెవిన్యూ అధికారులు ఉప తాసిల్దార్ ఎం వి ఎస్ నీరజ, ఎన్నికల డిటి తాతాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే రావాలి

వైసిపి నగర అధికార ప్రతినిధి యతిరాజుల

విశాలాంధ్ర - పెందుర్తి: ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్రెడ్డి రావాలని రాష్ట్ర ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధికార ప్రతినిధి యతిరాజుల నాగేశ్వరరావు అన్నారు. జగన్ సర్కారు పెన్షన్ మొత్తాన్ని మూడు వేలకు పెంచడంతో గురువారం ఉదయం జీవీఎంసీ 94 వార్డు అప్పల నరసయ్య కాలనీలో పలువురు లబ్ధిదారులకు ఆయన పెన్షన్ అందజేశారు. పింఛన్ దారులతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా జగన్ అమలుపరిచి రికార్డు నెలకొల్పారని కొనియాడారు. రాష్ట్ర ప్రజలందరిలోనూ ఆయన పట్ల అపార నమ్మకం అభిమానం మరింత పెరిగాయని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 స్థానాల్లోనూ వైసీపీ విజయభేరి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట వైసీపీ నాయకులు కంచిపాటి జగదీష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా తిరుపావడ సేవ

విశాలాంధ్ర - పీఎం పాలెం: మిదిలాపురి ఉడా కాలనీ లో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణం లోని వెంచేసియున్న శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి ఆలయం లో ధనుర్మాసం ఉత్సవాలు సందర్భంగా గురువారం 19 వ రోజు తిరుపావవాడ సేవ సందర్భంగా 127 కేజీలు అన్నప్రసాదాలు, అలాగే ఇతర సాంప్రదాయ పిండి వంటలు తో.. భక్తుల సహాయ సహకారాలతో తిరుప్పావడ సేవ అర్చకులు పీసపాటి నరసింహాచార్యులు ఘనంగా నిర్వహించారు. హరే కృష్ణనామ మంత్ర స్మరణ తో ఆలయం మారు మరోగిపోయినది భక్తులు ఆనంద పరవసులు అయ్యారని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ తెలిపారు.

బోరు పనులు పునః ప్రారంభించాలి



విశాలాంధ్ర - జి.మాడుగుల: వైఎస్సార్ జల కళ ద్వారా బోరు పనులు పున: ప్రారంభించాలని కూనేటి గ్రామస్తులు డిమాండ్ చేశారు. కూనేటి గ్రామంలో ఇంటింటికి కొళాయి అని బోరు తవ్వించడం జరిగిందని, బోరు తవ్వి రెండు ఏళ్లు పూర్తి అవుతున్న పనులు మాత్రం జరగడం లేదన్నారు. ప్రభుత్వం కూనేటి గ్రామంలో ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేసి కూనేటి గ్రామస్తుల త్రాగు నీరు సమస్య పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూనేటి గ్రామస్తులు వంజరి బలంనాయుడు, సాగెని బొంజిబాబు, మాతే పండు దొర, పాంగి సింహచలం, కూనేటి గ్రామస్తులు పాల్గొన్నారు.

షర్మిల కాంగ్రెస్‌లో చేరడం హర్షనీయం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: కాంగ్రెస్ పార్టీలో వైయస్సార్టిపి అధినేత్రి వైయస్ షర్మిల చేరడం హర్షినీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ తాడి మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశారని, ఆయన వారసురాలిగా కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు.

లా అండ్ ఆర్డర్ సమస్యలపై సమావేశం

విశాలాంధ్ర - ముంచిగిపుట్టు: రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని లా అండ్ ఆర్డర్ సమస్యలపై వివిధ పార్టీల నాయకులకు అవగాహన కార్యక్రమంలో ఏర్పాటుచేసిన ఎస్ఐ కే రవీంద్ర గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో మండలంలో వివిధ రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్టిలో పెట్టుకుని ఎస్ ఐ కె .రవీంద్ర లా అండ్ ఆర్డర్ సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ కె.రవీంద్ర మాట్లాడుతూ మండలంలో ఎటువంటి వారైనా లా అండ్ ఆర్డర్ కు విరుద్ధంగా సమస్యలు సృష్టిస్తే బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిన్నయ్య మండలంలో గల వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

పిల్లల అరుదైన వ్యాధులపై సమీక్ష



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పిల్లలు ఎదుర్కొంటున్న వివిధ అరుదైన వ్యాధులపై గురువారం కేజీ ఆసుపత్రి నిపుణులైన పిల్లల వైద్యులతో ఆసుపత్రి సమావేశ మందిరంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఏపిఎస్సీపిసిఆర్) చైర్ పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మునుపు పిల్లల వార్డుల్లో పర్యటించి తల్లిదండ్రులతో మాట్లాడి వివిధ దీర్ఘకాలిక,అరుదైన వ్యాధులపై సమాచారం సేకరించారు. అప్పారావు, సీతారాంలు ఆసుపత్రి పర్యవేక్షణాధికారి డాక్టర్ పి.అశోక్ కుమార్, పిల్లల వార్డు అధిపతి డాక్టర్ ఎం.ఎస్.రాజు, డాక్టర్ చక్రవర్తి, గైనకాలజి విభాగాధిపతి డాక్టర్ కె.వి.ఎస్.ఎం.సంధ్యారాణి, డి.సి.ఎస్.ఆర్.ఎం.ఓ.డాక్టర్ లక్ష్మి తులసి తదితరులతో నిర్వహించిన సమీక్షలో బ్రెయిన్ ఫీవర్‌తో గత రెండేళ్లుగా మరణించిన పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ పి.అశోక్ కుమార్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో కమిషన్ ఆదేశాలు అనుసరించి తన పరిధిలో పరిష్కారమయ్యే వాటికి ప్రాధాన్యతనిస్తామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మెన్ ఎం.ఆర్.ఎల్.రాధ, ఐ.సి.డి.ఎస్.ప్రొజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరి,జిల్లా ప్రొబేషనరీ అధికారి.ఎం.శరత్,సి. డి.పి.ఓ.శ్రీలత, జిల్లా బాలల సంరక్షణ అధికారి లక్ష్మి, పి.ఓ.ఐ.సి. రమేష్, వన్ స్టాఫ్ సెంటర్ ప్రతినిధి శరణ్య తదితరులు పాల్గొన్నారు.

సాగర పరిక్రమతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సాగర పరిక్రమ కార్యక్రమంతో మత్స్యకార సోదరులకు తగిన ప్రోత్సాహం అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు రానున్నాయని, మరింత ఆర్థిక భరోసా లభించనుందని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాలా పేర్కొన్నారు. ఫిషింగ్ హర్బర్ వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన 10వ సాగర పరిక్రమ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా కేంద్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ సహాయ మంత్రి డా. ఎల్. మురుగన్, రాష్ట్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి 10వ సాగర పరిక్రమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని, అందులో మత్స్యకారుల కోసం అనేక కార్యక్రమాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర మత్స్య

శాఖ జాయింట్ సెక్రటరీ నీతూ ప్రసాద్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం సాగర్ పరిక్రమ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పద్మశ్రీ, మత్స్య శాఖ కమిషనర్ కే. కన్నబాబు, రాష్ట్ర మత్స్యకారుల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పేర్ల విజయ్ చందర్, స్థానిక కార్పొరేటర్ చెన్న జానకిరామ్, మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు షేక్ లాల్ మొహమ్మద్, సహాయ సంచాలకులు ఎం. విజయక్రిష్ణ, ఎఫ్.డి.ఓ ఎం. ఆర్. ఆశాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి బెంగుళూరులో 'మెటల్ ఫార్మింగ్ ఎగ్జిబిషన్'

విశాలాంధ్ర/విశాఖపట్నం: ఇండియన్ మెషిన్ టూల్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐఎంటీఎంఏ) ఆధ్వర్యంలో మెటల్ ఫార్మింగ్ ఎగ్జిబిషన్ ఎనిమిదో ఎడిషన్ బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ (బీఐఈసీ)లో ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఐఎంటీఎంఏ ప్రెసిడెంట్ రాజేంద్ర ఎస్ రాజమనే తెలిపారు. మెటల్ ఫార్మింగ్, మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీలపై ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. టూల్‌టెక్ 2024 మెషిన్ టూల్ యాక్సెసరీస్, ఫార్మింగ్ టూల్స్, డై అండ్ మోల్డ్, మెట్రాలజీ, సీఏడీ/సీఏఎం, డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో సంకలిత తయారీ, పరిశ్రమలో సరికొత్త ఆవిష్కరణలను కలిగి ఉందన్నారు. 4.0, వెల్డ్ ఎక్స్పో, వెల్డింగ్, కటింగ్, అసోసియేషన్‌తో అనుబంధం కోసం ఈ ప్రదర్శన అన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వెల్డింగ్ ఏకకాలంలో నిర్వహించబడుతుందన్నారు. మోల్డెక్స్ ఇండియా, ఫాస్టెనెక్స్ ఇండియా, మెస్సే స్టట్‌గార్ట్ ద్వారా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. వరుసగా మౌల్డింగ్, ఫాస్టెనర్‌లు, ఫిక్సింగ్ టెక్నాలజీలపై దృష్టి సారించి, ఐఎంటీఈఎక్స్ ఫార్మింగ్ 2024తో పాటు ఉంటాయన్నారు. ఐఎంటీఈఎక్స్ ఫార్మింగ్ 2024లో దాదాపు 45 వేల చదరపు మీటర్ల ఎగ్జిబిషన్ స్థలంలో 18 దేశాల నుంచి దాదాపు 500 మంది ఎగ్జిబిటర్లు పాల్గొంటారన్నారు.

పశు సంపదను కాపాడుకుందాం

విశాలాంధ్ర - గంగవరం: పశుసంపదను కాపాడుకుని అభివృద్ధి చేసుకునే బాధ్యత రైతుల పైన ఉందని ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కలుముల అక్కమ్మ రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం గంగవరంలో ప్రారంభిం చిన గాలికుంటు వ్యాధి నిరోధక టీ కాల కార్యక్రమా న్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లైవ్ స్టాక్ అసిస్టెంట్ రాజు మాట్లాడుతూ గురువారం గంగవరంలో 332 పశువులకు ఏకాలు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు

నాగేశ్వరరావు, కీర్తన, బషీర్ బీబీ, గౌతమ్ పాల్గొన్నారు.

24వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని చేస్తు నిరవధిక సమ్మె 24 రోజుకు చేరుకుంది. గురువారం జివియంసి శిబిరం వద్ద అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, మినీలు శవాసనం వేసి తమ నిరసను తెలిపారు. బుధవారం జరిగిన ఛలో కలెక్టరేట్ కార్యక్రమంలో పోలీసులు అతిగా వ్యవహరించి మహిళపై విచక్షణా రహితంగా ప్రవర్తించారని, అరెస్టుల సందర్భంలో అనేకమంది మహిళలకు గాయాలు అయ్యాయని, కొంతమంది మగ పోలీసులు మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించారని అంగన్వాడి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు వై.తులసి మాట్లాడుతూ పోలీసులు లాఠీచార్జీలు చేసిన, అరెస్టులు చేసిన, నిర్బంధాలు ప్రయోగించినా తమ డిమాండ్‌లు సాధించేవరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌ అధ్యక్షురాలు పి.మణి, యూనియన్ నాయకులు ఆర్.శోభారాణి, ఎం.వెంకట లక్ష్మి, ఆర్.నాగేశ్వరి, రామలక్ష్మి, పూజిత, పార్వతీ, నరసయ్యమ్మ, పాపవేణి, రాధరాణి, శ్యామల, ఎ.సత్య,, బి.ఈశ్వరమ్మ, ఆర్.ఈశ్వరమ్మ, తదితరులతో పాటు వందలాది మంది అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

గంగవరం: డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరింది. ఈ

సందర్భంగా మండల సిఐటియు కార్యదర్శి కొర్రపు రాణి మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించే వరకు సమ్మెను విరమించేది లేదని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం జరుగుతుందన్నారు.

దుంబ్రిగుడ: అంగన్వాడి కార్మికులు చేపడుతున్న సమ్మె మండలంలో కొనసాగుతుంది. గురువారం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ జంక్షన్

వద్ద అంగన్వాడి కార్మికులు వినూత్న రీతిలో కబడ్డీ ఆడుతూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కే కొండమ్మ, జి పవిత్ర, కే సత్యవతి ,నిర్మల మండలంలోని అంగన్వాడీ కార్మికులు, హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోటవురట్ల: చాలీ చాలని జీతాలతో గ్రామాల్లో సేవలు అందిస్తున్న అంగనవాడి సిబ్బంది డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని మండల టిడిపి అధ్యక్షులు జానకి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన నిరసన దీక్షలో తెదేపా శ్రేణులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. గత 24 రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు నిరసనలు తెలియజేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వానికి కనీస చలనం

లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వేచలపు జనార్ధన్, సుంకర బాబ్జి, తిరుమల రావు, బొడ్డేటి వెంకటరమణ, కసిరెడ్డి ఏసు, బత్తుల అప్పారావు, ఖాసీం, అంగన్వాడి యూనియన్ నాయకులు దేవిడ్, చిన్నమ్మలు, పుష్పకుమారి, గంగ అంగన్వాడీ కార్యకర్తలు తెదేపా జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

అనంతగిరి: అంగన్వాడీల సమ్మెకు సిఐటియు పూర్వ అధ్యక్షులు అజయ్ శర్మ మద్దతు గురువారం అనంతగిరి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు సిఐటియు పూర్వ అధ్యక్షులు అజయ్ శర్మ

మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జెడ్పీటీసీ సభ్యులు దీసరి గంగరాజు, సిఐటియు మండల కార్యదర్శి కిల్లో మోస్య, సీపీఎం మండల కార్యదర్శి సోమెల నాగులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు పి మంజుల, కమిడి లక్ష్మీ, కొర్రా లక్ష్మి, సాగర సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభం: 24వ రోజుకు చేరుకున్న అంగనవాడి కార్యకర్తలు సమ్మె సందర్భంగా జంక్షన్ నుండి ర్యాలీ నిర్వహించారు. న్యాయ పరంగా ధర్నా చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలను అక్రమంగా అరెస్టులను నిరసిస్తూ కూడలిలో మానవహారం ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ అంగనవాడి కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం సానుకూలంతో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షులు కె.వెంకటలక్ష్మి, కె.పద్మావతి, జిల్లా కోశాధికారి, అధ్యక్ష కార్యదర్శులు, సెక్టర్ లీడర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

లూయి బ్రెయిలీకి ఘన నివాళులు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం భవిత కేంద్రంలో ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలను అలంకరించి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి పి యస్ యన్ మూర్తి పాల్గొని బ్రెయిలీ లిపిని గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థుల టీచర్ మంగ, దివ్యాంగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర - కశింకోట: టీడీపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అను కార్యక్రమంలో బయ్యవరం గ్రామంలో ఆటో యూనియన్ వారితో రిజిస్ట్రేషన్ చేయించారు. బాబు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆడవారికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడం, రైతులకు సంవత్సరానికి 20,000 అలాగే ఎంతమంది పిల్లలు చదువుకున్న వారందరికీ సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున ఉచిత బస్సు ప్రయాణము, నిరుద్యోగ భృతి, యువతకు ఉద్యోగాలు అలాగే బాబు చేయబోయే కార్యక్రమాలు అన్నింటిని ఆటో యూనియన్ వారికి భవిష్యత్ గ్యారంటీ ఇంచార్జ్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె బాబర్ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ ఇన్చార్జ్ సిహెచ్ ప్రసాద్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎం జగన్

విశాలాంధ్ర - పరవాడ: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ. 3వేలు చేశారని పెదముషిడివాడ ఉప సర్పంచ్ అలమండ వెంకటలక్ష్మి అన్నారు. పచ్చిగొరువానిపాలెంలో లబ్ధిదారులకు గురువారం ఆమె పెన్షన్ పంపిణీ చేశారు. సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పెన్షన్ అందజేస్తోందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు పరిచిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇంతటి చక్కని సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌ను మరోసారి ముఖ్య మంత్రిగా ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ పావని, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బ్రాండిక్స్ ఉద్యోగుల అభిరుచికి అనుగుణంగా ఆహార పదార్థాలు

విశాలంధ్ర - అచ్యుతాపురం: బ్రాండిక్స్ ఉద్యోగుల ఆరోగ్యం, అభిరుచికి అనుగుణంగా ఆహార పదార్థాలు అందిస్తున్నట్టు దొరస్వామి అన్నారు. గురువారం బ్రాండిక్స్ సంస్థ కిచెన్ నిర్వహిస్తున్న అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా. ఎన్.భక్తదాస ప్రభుతో కలిసి దొరస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, మహిళా ఉద్యోగుల ఆరోగ్యం, అభిరుచి ప్రాధాన్య అంశాలుగా మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందిస్తున్నట్టు చెప్పారు. వారి వెంట అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు , బ్రాండిక్స్ యూనిట్ 3 సిబ్బంది పాల్గొన్నారు.

మిరియాల సాగుపై కళాజాత

విశాలాంధ్ర - అరకులోయ: ఏజెన్సీలో మిరియాల సాగుపై స్పైసెస్ బోర్డు ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాల ద్వారా గిరిజన రైతులకు అవగాహన కల్పిస్తున్నామని స్పైసెస్ బోర్డు సీనియర్ ఫీల్డు అధికారి బొడ్డు కళ్యాణి చెప్పారు. గురువారం చినలబుడు పంచాయతీ తుడుము, దొరవలస గ్రామాల్లో కళాజాత కార్యక్రమాలు నిర్వహించి మిరియాల సాగులో సస్యరక్షణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పరిశుభ్రతపై రైతులకు కళాజాత ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏజెన్సీలో మిరియాల సాగును మిరింత విస్తరణకు కృషి చేస్తున్నామన్నారు. మిరియాల రైతులకు రాయితీపై మిరియాలు వలిచే యంత్రాలను రైతులకు అందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన అధికారి కె.శిరీష, చినలబుడు సర్పంచ్ బురిడి ఉపేంద్ర, కె. దశరథ రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

విశాలాంధ్ర - గొలుగొండ: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు 98 శాతం నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన వైయస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. ఏ రాష్ట్రంలోని ఎన్నికల మేనిఫె స్టోలోని వాగ్దానాలు అమలు చేసిన సందర్భాలు ఆంధ్రప్రదేశ్లో తప్ప మరెక్కడ లేవన్నారు. ముఖ్య మంత్రిగా గెలుపొందిన నాటి నుంచి వాగ్దానాలు నెరవేర్చడంతోనే పరిపాలన కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి.మోహన్‌రావు, నర్సీపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిటికెల భాస్కర నాయుడు, జడ్పీటిసి సుర్ల వెంకట గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, ఎంపీడీవో డేవిడ్ రాజ్, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, వైస్ ఎంపీపీలు ఆదినారాయణ, జక్కు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అంధ విద్యార్థినికి సత్కారం

విశాలాంధ్ర - నక్కపల్లి: చదువుకు పేదరికం, అంధత్వం అడ్డుకాదని లక్ష్యం ఉంటే చాలని నిరూపించిన సింహాచలం అనే అంధ విద్యార్థినిని గొడిచర్ల హైస్కూల్ ల్లో హెచ్. ఎమ్. రామ ప్రతాపరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సత్కరించారు. ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ పర్యవేక్షణలో అంధవిద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు హెచ్. ఎమ్. రామ ప్రతాపరావు తెలిపారు. మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ ఆమెను అభినందించారు.